ఇవిఎం, వివి.ప్యాట్ గోదాము తనిఖీ

ప్రజాశక్తి - కాకినాడ

కలెక్టరేట్ వద్ద ఉన్న ఇవిఎం, వివి ప్యాట్ గోదామును గురువారం జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా రెవెన్యూ, ఎన్నికలు, పోలీస్ శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఇవిఎంల రక్షణ, భద్రతకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను తనిఖీ చేసి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇవిఎం, వివిప్యాట్‌లకు పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని అధికారులను జెసి రాహుల్‌మీనా ఆదేశించారు. ప్రతి నెల ఇవిఎం, వివిప్యాట్ గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి, సమగ్ర నివేదికను భారత ఎన్నికల సంఘానికి పంపిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ ఎస్.మల్లిబాబు, కలెక్టరేట్ ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ఎం.జగన్నాథం, సిబ్బంది పాల్గొన్నారు.

దోమ కాటు..రోగాల పోటు...

-పల్లెలు, పట్టణాల్లో దోమల దండయాత్ర

-నివారణ చర్యలు పూజ్యం

-రోగాలతో సతమతమవుతున్న సామాన్యులు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

పట్టణాలు, పల్లెలు అనే తేడా లేకుండా అన్నిచోట్లా దోమలు దండయాత్ర చేస్తున్నాయి. దోమపోటుతో ప్రజలు రోగాలతో సతమతమవుతున్నారు. ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారు. డెంగీ, మలేరియా వంటి ప్రాణాంతక వ్యాధులతో పోరాడుతున్నారు. అయితే అధికారులు అరకొర నివారణ చర్యలకే పరిమితం అవుతుండడం వలన దోమల ఉధృతి మరింత పెరుగుతుంది.

ప్రస్తుతం వర్షాకాలం సీజన్ నేపథ్యంలో అనేక ప్రాంతాలు దోమలకు నిలయాలుగా మారుతున్నాయి. పారిశుధ్య పనులు సక్రమంగా జరగని పరిస్థితి ఏర్పడింది. పల్లెలకు 15వ ఆర్థిక సంఘం నిధులను గత 4 నెలల నుంచి విడుదల చేయకపోవడంతో శానిటేషన్ పనులు అరకొరగానే సాగుతున్నాయి. కాకినాడ నగరపాలక సంస్థతో పాటు పలు మున్సిపాలిటీల్లో చెత్తను శుభ్రం చేసే పనులు నత్తనడకన సాగుతున్నాయి. దీంతో పట్టణాల్లో దోమ పోటు విపరీతంగా పెరిగిపోతుందంటూ ఆందోళన వ్యక్తం అవుతుంది.

జిల్లాలో 22.50 లక్షల జనాభా ఉన్నారు. 44 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 620 ఆరోగ్య సచివాలయాలు, 10 సామాజిక ఆరోగ్య కేంద్రాలు, 23 పట్టణ ఆరోగ్య కేంద్రాలు, 100 మంది వైద్యులు, 1049 మంది పారా మెడికల్ సిబ్బంది పని చేస్తున్నారు. అయితే దోమల నియంత్రణకు అధికారులు అరకొర చర్యలకే పరిమితం అవుతున్నారన్న విమర్శలు ప్రజల నుంచి వెల్లువెత్తుతున్నాయి. ప్రస్తుతం వర్షాల సీజన్ కావడంతో భారీ వానలు కురిస్తే ఇంటి ఆవరణలోని పూల కుండీలు, వాటర్ ట్యాంకులు, ఇంటిపై ఉన్న టైర్లు, ఖాళీ కొబ్బరి బోండాలు, ప్లాస్టిక్ డబ్బాల్లోనూ నీరు ఎక్కువగా నిల్వ ఉండి దోమలు విజృంభిస్తున్నాయి. వీధులు, కాలనీలు, శివార్లు అనే తేడా లేకుండా దోమల దండయాత్ర చేస్తున్నాయి. ఆయా ప్రాంతాల్లో కొత్తగా అనేక భవనాలు, అపార్ట్‌మెంటు నిర్మాణాలు జరుగుతున్నాయి. వీటి కింద ఉన్న నీళ్ల ట్యాంకులపై మూతలు లేకపోవడం, క్యూరింగ్ కోసం వాడిన నీరు రోజుల తరబడి నిల్వఉంచుతుంటంతో అవి డెంగీ (టైగర్) దోమలకు నిలయంగా మారుతున్నాయి. జిల్లాలో పలు పంచాయతీల్లో అధ్వాన్న పారిశుధ్యం నెలకొనడంతో దోమలు విపరీతంగా పెరుగుతున్నాయి. మైనర్ పంచాయతీల్లో నిధుల కొరత వేధిస్తున్నది. దీంతో పారిశుధ్య పనులు సక్రమంగా జరగడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మేజర్ పంచాయతీల్లో సిబ్బంది కొరతతో సకాలంలో పనులు జరగక దోమలకు నిలయాలు పెరుగుతున్నాయి. ప్రస్తుతం ఎక్కడికక్కడ వర్షాలు కురుస్తున్న తరుణంలో మురుగునీరు ముందుకు సాగని పరిస్థితి నెలకుంది. దీంతో దోమల గణనీయంగా పెరిగి ఏటా మాదిరిగా రోగాలు సామాన్య ప్రజలను పట్టిపీడిస్తున్నాయి.

అరకొరగానే అవగాహన కార్యక్రమాలు

దోమల నివారణకు జిల్లా మలేరియా నివారణ విభాగం ఆధ్వర్యంలో ఏటా అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నా అవి తూతూ మాంత్రంగానే సాగుతున్నాయనే విమర్శలు లేకపోలేదు. అర్బన్ హెల్త్ సెంటర్లు, పిహెచ్‌సిల పరిధిలో ఇంటింటికీ తిరిగి దోమల వలన కలిగే అనార్థాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. అవి సక్రమంగా జరగడం లేదని పట్టణ, గ్రామీణ ప్రజలు ఆరోపిస్తున్నారు. దోమల నివారణకు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని వాపోతున్నారు. గతేడాది ఏప్రిల్ నుంచి ఈ ఏడాది ఏప్రిల్ చివరి వరకూ జిల్లాలో 6 మలేరియా కేసులు నమోదయ్యాయని అధికారులు చెబుతున్నారు. అయితే ఇవి అధికారిక లెక్కలు మాత్రమే లెక్కకు రానివి పదుల సంఖ్యలో కేసులు ప్రయివేటు ఆస్పత్రుల్లో నమోదవుతున్నాయి. అలాగే 326 డెంగీ కేసులు అధికారికంగా నమోదవ్వగా వేలల్లో బాధితులు ఎప్పటికప్పుడు ప్రైవేటు ఆస్పత్రిల్లో చికిత్స పొందుతున్న పరిస్థితి నెలకొంది. దోమలు, ఇతర క్రిమి కీటకాల నివారణ కార్యక్రమంలో భాగంగా 108 వసతిగృహాల్లో దోమల మందు పిచికారీ కార్యక్రమం జరిపారు. జిల్లాలో ఉన్న పిహెచ్‌సిలు, అర్బన్ హెల్త్ సెంటర్ల పరిధిలో యాంటి లార్వాల్ ఆపరేషన్స్‌లో భాగంగా దోమల మందు గాలిలో పిచికారీ, ఫాగింగ్ నిర్వహిస్తున్నామని అధికారులు చెబుతున్నప్పటికీ వాస్తవానికి ఈ కార్యక్రమాలు పట్టణ ప్రాంతాల్లో ఎక్కడా సక్రమంగా జరగడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పల్లె ప్రాంతాలలో అయితే దోమల నివారణకు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రతి శుక్రవారం ఫ్రైడే-డ్రైడే కార్యక్రమం మొక్కుబడి తంతుగానే సాగుతోంది. యాంటీ లార్వాల్ ఆపరేషన్‌లో ఆయిల్ బాల్స్‌ను నిల్వవున్న నీటిలో విడుస్తున్నామని అధికారులు లెక్కలు చెప్పుకోవడానికి మాత్రమే అనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ప్రతి మూడవ శనివారం 'స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర'లో పారిశుధ్యం, మురికి కాలువలలో పూడిక తీత, పరిసరాలలో ఉన్న వ్యర్థాలను నిర్మూలన కార్యక్రమాలు మొక్కుబడిగానే జరుగుతున్నాయి.

'గంబూషియా' చేప పిల్లలను మంచినీటి నిల్వ ట్యాంకులో వదులుతున్న అధికారులు(ఫైల్‌ఫొటో)

అవగాహన కల్పిస్తున్నాం

పట్టణాల్లోనూ, గ్రామీణ ప్రాంతాల్లోనూ నీటి నిల్వలు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మంచినీటి ట్యాంకులను తప్పనిసరిగా వారానికొకసారి శుభ్రం చేసుకునే విధంగా అవగాహన కల్పిస్తున్నాం. ఆశలు, ఎఎన్ఎంలు ద్వారా సచివాలయ సిబ్బందితో సమన్వయం చేసుకుని దోమలు వృద్ధి చెందకుండా ఇంటింటికి అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. దోమల నివారణ కోసం జిల్లాలో గుర్తించిన ప్రదేశాలలో 2 లక్షల గంబూషియా చేప పిల్లలను విడుదల చేశాము. ఇవి దోమ గుడ్లను ఆహారంగా తీసుకుంటాయి. దానివల్ల దోమల నివారణ జరుగుతుంది.

-పి.విల్సన్, జిల్లా మలేరియా అధికారి, కాకినాడ

రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షిస్తున్న డిఆర్‌ఒ జె.వెంకటరావు

పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుకు సహకారం

ప్రజాశక్తి - కాకినాడ

జిల్లాలో పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్, కొత్త పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు ప్రక్రియకు సహకరించాలని డిఆర్‌ఒ జె.వెంకట్రావు కోరారు. గురువారం కలెక్టరేట్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం జరిగింది. జిల్లాలో చేపడుతున్న ఓటర్ జాబితా కార్యక్రమాలు, పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్, కొత్త పోలింగ్ కేంద్రాలకు ప్రతిపాదన, ఫారం-6, 7, 8 పరిష్కారం, కొత్త ఓటర్ల నమోదు వంటి అంశాలను డిఆర్‌ఒ వివరించారు. జిల్లాలో 1000 నుంచి 1200 మంది ఉన్న పోలింగ్ స్టేషన్లు 443, 1200 మంది పైబడి ఓటర్లు ఉన్న పోలింగ్ స్టేషన్లను 423 ఉన్నాయన్నారు. వీటిలో సుమారు 400 స్టేషన్లను ఓటర్ల సౌలభ్యాన్ని పరిగణలోకి తీసుకుని పునర్వవస్థీకరణ, కొత్త పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదించడం జరుగుతుందన్నారు. పోలింగ్ నిర్వహణకు అనువుగా లేని కేంద్రాలను అనువైన మరో భవనాలకు మార్పునకు ప్రతిపాదిస్తామన్నారు. జిల్లాలో కొత్తగా 183 పోలింగ్ కేంద్రాలు రానున్నాయని, ప్రస్తుతం జిల్లాలోని 1640 పోలింగ్ కేంద్రాల్లో 16,40,278 మంది ఓటర్లుగా నమోదైయున్నారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు గదుల సాయిబాబా (టిడిపి), రావూరి వెంకటేశ్వర రావు(వైసిపి), ఎవివి.సత్యనారాయణ(జనసేన), సిహెచ్.రమేష్‌బాబు(బిజెపి), సబ్బారపు అప్పారావు (బిఎస్‌పి), పి.శ్రీనివాసు (ఐఎన్‌సి), తోకల వరదరాజునంబి (ఆప్), పలివెల వీరబాబు(సిపిఎం), ఎన్నికల విభాగ పర్యవేక్షకులు ఎం.జగన్నాథం పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - పెద్దాపురం

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప, డిసిసిబి ఛైర్మన్ తుమ్మల బాబు అన్నారు. గురువారం మండలంలోని పులిమేరు నుంచి విరవ గ్రామం వరకు నాబార్డు నిధులు రూ1.60 కోట్లతో సిసి రోడ్డు నిర్మాణానికి వారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పులిమేరు నుంచి విరవ వరకు ప్రస్తుతం ఉన్న గ్రావెల్ రహదారిని సిసి రోడ్డుగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తుమ్మల సురేఖ, టిడిపి మండల అధ్యక్షులు మొయిళ్ళ కృష్ణమూర్తి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రేలంగి వెంకటరావు, ఎలక్షన్ కో కన్వీనర్ కుప్పిరెడ్డి నాగబాబు, వంగలపూడి దుర్గాజి, సుంకర అప్పన్న, జట్ల విజయ్ పాల్గొన్నారు.

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంఎల్ఎ చినరాజప్ప

ప్రదర్శన చేస్తున్న అఖిలపక్ష నాయకులు

విలీనం కోరుతూ ప్రదర్శన

ప్రజాశక్తి - కాజులూరు

రామచంద్రపురాన్ని కాకినాడ జిల్లాలో విలీనం చేయలని కోరుతూ గొల్లపాలెంలో భారీ ప్రదర్శన జరిగింది. గురువారం రామచంద్రపురం నియోజకవర్గ జెఎసి ఆధ్వర్యంలో కాజులూరు సెంటర్ నుంచి మార్కెట్ సెంటర్ వరకు ప్రదర్శన సాగింది. ఈ సందర్భ:గా జెఎసి కన్వీనర్ మాగాపు అమ్మిరాజు, కో-కన్వీనర్ బి.సిద్ధు మాట్లాడుతూ తమ ప్రాంతం నుంచి అమలాపురం వెళ్లాలంటే 60 కిలోమీటర్లు వెళ్లాల్సివస్తుందన్నారు. అదే కాకినాడకు వెళ్లాలంటే కేవలం 25 కిలోమీటర్లు మాత్రమేనని అన్నారు. అమలాపురం వెళ్లాలంటే ప్రజలు ఎన్నో వ్యయప్రయాసలకు గురి కావాల్సి వస్తుందన్నారు. అత్యవసర వైద్యసేవలు అందుబాటులో లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. 2022-23లో జిల్లాల పునర్విభజనలో నాటి ప్రభుత్వం స్థానిక ప్రజల అభిప్రాయాలను ఏమాత్రం పరిగణనలోకి తీసుకోకుండా నిర్ణయం చేశారని అన్నారు. జరిగిన తప్పును సరిచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోతురాజు ప్రసన్నమౌనిక, సహకార సంఘం అధ్యక్షులు అంగర కృష్ణ, కడలి రాంపండు, పోతుల వీరబాబు, తోట కృష్ణ, పెట్ట కృష్ణమూర్తి, అంగర శ్రీనుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఛార్జీల భారాలు రద్దు చేయాలి

-అమర వీరుల స్ఫూర్తితో

ఉద్యమిస్తామని వామపక్షాల ప్రతిజ్ఞ

జిల్లాలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో వామపక్షాల ఆధ్వర్యంలో గురువారం ప్రతిజ్ఞ కార్యక్రమాలు జరిగాయి. విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

ప్రజాశక్తి - యంత్రాంగం

కాకినాడ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై వేస్తున్న విద్యుత్ చార్జీల ధారాలకు వ్యతిరేకంగా విద్యుత్ పోరాట అమరవీరుల స్ఫూర్తితో పోరాడుతామని వామపక్ష పార్టీల నాయకులు ప్రతిజ్ఞ చేశారు. గురువారం కలెక్టరేట్ వద్ద వామపక్షాల ఆధ్వర్యంలో ప్రతిజ్ఞా కార్యక్రమం జరిగింది. తొలుత 2000 ఆగస్టు 28న హైదరాబాద్ బషీర్‌బాగ్‌లో జరిగిన విద్యుత్ పోరాటంలో అమరులైన రామకృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి, బాలస్వామి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి కె.బోడకొండ, సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జె.వెంకటేశ్వర్లు, సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ జిల్లా నాయకులు గొడుగు సత్యనారాయణ, ఆంధ్రప్రదేశ్ రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షుడు వల్లూరి రాజబాబు మాట్లాడారు. అమరుల స్ఫూర్తితో ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై వేస్తున్న విద్యుత్ ఛార్జీల భారాలకు వ్యతిరేకంగా పోరాడుతామని ప్రతిజ్ఞ చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై విద్యుత్ భారాలు రద్దు చేయకపోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదన్నారు. ప్రజలంతా వామపక్షాల ఉద్యమానికి అండగా నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) జిల్లా నాయకులు సిహెచ్.నాగేశ్వరరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్, సిపిఐ నగర కార్యదర్శి పప్పు ఆదినారాయణ, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి ఎ.భవాని, సాయి, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యులు ఆర్.రఘువులు, గుబ్బల ఆదినారాయణమూర్తి, ఐఎఫ్‌టియు నాయకులు కె.చంటి, వై.లోకాంబిక, లిబరేషన్ నాయకులు గుబ్బల నాగేశ్వరరావు, రైతు కూలీ సంఘం నాయకులు వై.సత్తిబాబు, ఎఐఎఫ్‌టియు. జిల్లా అధ్యక్షుడు ఎం. సత్యం, సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు కెఎస్.శ్రీనివాస్, నగర కమిటీ సభ్యులు మలక వెంకట రమణ, కె.వీరబాబు, చంద్రమళ్ళ పద్మ, మేడిశెట్టి వెంకటరమణ, కె.సత్తిబాబు, అనపర్తి ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు. **కాకినాడ రూరల్** సిపిఎం రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో చీడిగ విద్యుత్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ప్రజా వ్యతిరేక విద్యుత్ సంస్కరణలకు త్రిప్పి కొడతామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం విద్యుత్ శాఖ ఎఇకి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పెద్దింశెట్టి రామకృష్ణ, సిహెచ్.విజయకుమార్, జెఎస్‌కె.శ్రీనివాసరావు, సిహెచ్.అజయ్‌కుమార్, సూర్యం, వి.చంద్రరావు, ఎ.సుబ్రహ్మణ్యం, రాజా, నాగదేవి, త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు. అలాగే తూరంగి అల్లూరు సీతారామరాజు కాలనీలో స్థానిక యువకులు విద్యుత్ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు సిహెచ్.అజయ్‌కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పిట్టా సురేష్, మల్లాడి మణికంఠ, రేగల శ్రీను, కింతాడి నరసింహమూర్తి, ఆర్.శ్రీనివాస్ పాల్గొన్నారు. **పెద్దాపురం** మున్సిపల్ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద 'విద్యుత్ అమరవీరుల సంస్మరణ - ప్రతిజ్ఞ' దినం కార్యక్రమం జరిగింది. సిపిఎం మండల కార్యదర్శి క్రాంతికుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు చింతల సత్యనారాయణ, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నీలపాల సూరిబాబు విద్యుత్ అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిరపరపు శ్రీనివాస్, కేదారి నాగు, డి సత్యనారాయణ, డి.కృష్ణ, మరిడియ్య, కె.అప్పన్న, యాసలపు రమేష్, మహాపాతిన రాంబాబు, గూనూరు వెంకటరమణ, తైనాల శ్రీను, తాడిశెట్టి గంగ పాల్గొన్నారు. **కరప** మండలంలోని పెనుగుదురు గ్రామంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి సిహెచ్.రమణీ మాట్లాడుతూ అమరవీరుల స్ఫూర్తితో విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నూకరత్నం, విమల, రమాదేవి, డి.శారాబిన్, డి.మాధవి, వారా మంగ, డి.రాణి, వి.కావ్య పాల్గొన్నారు. **పిఠాపురం** స్థానిక నందూరి ప్రసాద్‌రావు భవనంలో విద్యుత్ అమరవీరులకు సిపిఎం నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కన్వీనర్ కె చిన్న, కోనేటి రాజు మాట్లాడారు. అమరవీరుల స్ఫూర్తితో విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా పోరాడుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు విశ్వనాథం, జి.వీరబాబు, నాగేశ్వరరావు, డి.గోపాలకృష్ణ, శ్రీను, మణికంఠ, రామకృష్ణ, సూరిబాబు, సత్తిబాబు పాల్గొన్నారు. **తాళ్లరేవు స్థానిక** ప్రజా సంఘాల కార్యాలయంలో టేకుమూడి ఈశ్వరరావు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. విద్యుత్ భారాలపై ప్రజలను చైతన్యపరుస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వడ్డి ఏడుకొండలు, వల్లు రాజబాబు, విప్పర్తి శ్రీనివాసరావు, బొంతుమోహన్, ముడుగు వెంకటశ్రీనివాస్, గోడి భాస్కరరావు, దుప్పి అదృష్టదీపుడు, రాచపల్లి దుర్గాప్రసాద్, సుజాత, లోవలక్ష్మి పాల్గొన్నారు.

కాకినాడలో ప్రతిజ్ఞ చేస్తున్న వామపక్షాల నాయకులు

పెద్దాపురంలో అమరవీరులకు నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

కాకినాడ రూరల్‌లో తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నేతలు

పిఠాపురంలో నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

కరపలో ప్రతిజ్ఞ చేస్తున్న ఐద్వా నాయకులు, కార్యకర్తలు

కార్టూ'నిజం'

సమస్యలపై గళమెత్తిన కౌన్సిలర్లు

ప్రజాశక్తి - గొల్లప్రోలు

పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కౌన్సిలర్లు గళమెత్తారు. గురువారం నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశం ఛైర్‌పర్సన్ గంద్రేటి మంగతాయారు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్లు గంట అప్పలస్వామి, గుల్ల సుబ్బారావు, మైనం భవాని, మొగిలి దొరబాబు రంగప్ప చెరువు పూర్తిగా గుర్రపు డెక్కతో ఉందని, దీంతో పశువులకు తాగడానికి కనీసం నీరు ఉండటం లేదన్నారు. ఈ చెరువు ద్వారా పంచాయతీకి లక్షల రూపాయల ఆదాయం వచ్చేదని, తక్షణమే చెరువును వాడుకలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. సిసి రోడ్ల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదని అప్పలస్వామి విమర్శించారు. అన్న క్యాంటీన్ స్లాబు లీకేజీ, వీధిలైట్లు సమస్య, డ్రెయినేజీలో పూడిక తీత, తదితర సమస్యలను కౌన్సిలర్లు కౌన్సిల్ ముందుకు తీసు కొచ్చారు. ఈ సమావేశంలో కమిషనర్ ఎన్.కనకా రావు, వైస్ ఛైర్‌పర్సన్ తెడ్లపు అలేఖ్యరాణి, కౌన్సిలర్లు, అధికారులు నవీన్‌చంద్ర, నీలిమ, దీప్తి పాల్గొన్నారు.

కౌన్సిల్‌లో మాట్లాడుతున్న ఛైర్‌పర్సన్ మంగతాయారు

యూరియా కోసం క్యూ కట్టిన రైతులు

ఒక రైతుకు ఒక బస్తాయే యూరియా

ప్రజాశక్తి - గొల్లప్రోలు

యూరియా కోసం రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. గురువారం మండలంలోని చేబ్రోలు సొసైటీకి యూరియా లోడు రావడంతో రైతులు పెద్దఎత్తున సొసైటీ వద్దకు చేరుకున్నారు. ఉదయం 7 గంటలకే సొసైటీ వద్ద రైతులు యూరియా కోసం ఎగబడ్డారు. ఈ సందర్భంగా రైతుల మధ్య స్వల్ప తోపులాట చోటుచేసుకుంది. పోలీసుల పర్యవేక్షణలో ఒక్కో రైతుకు ఒక బస్తా చొప్పున పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ ఓరుగంటి నందీశ్వరుడు మాట్లాడుతూ రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. రైతులకు సరిపడా ఎరువులు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

డివిజన్‌లో 92 మిల్లీ మీటర్ల వర్షపాతం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం రెవెన్యూ డివిజన్ పరిధిలోని 11 మండలాల్లో గురువారం 92 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయిందని కార్యాలయ ఎఒ మాధవరావు తెలిపారు. మండలాల వారీగా కోటనందూరులో 21.8, తునిలో 14.8, రౌతులపూడిలో 10.6, శంఖవరంలో 9.4, ఏలేశ్వరంలో 2.2, జగ్గంపేటలో 6.4, కిర్లంపూడిలో 2, ప్రత్తిపాడులో 6.6, తొండంగిలో 5.4, పెద్దాపురంలో 8.6, గండేపల్లిలో 4.2 మిల్లీమీటర్ల చొప్పున వర్షపాతం నమోదయిందన్నారు.

ఎరువుల వాడకం తగ్గించేలా చర్యలు

ప్రజాశక్తి - సామర్లకోట

ఆరోగ్యకరమైన పంటను పండించేందుకు రైతులు ఎరువులు, పురుగుల మందుల వాడకాన్ని తగ్గించాలని మండల వ్యవసాయ అధికారి వంగపండు మురళీధర్ సూచించారు. గురువారం మండలంలోని ఉండూరు గ్రామంలో జిఎపి పొలంబడి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించుటమే లక్ష్యంగా పొలంబడి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పొలంబడి సూత్రాలను పాటిస్తూ మిత్ర పురుగులను సంరక్షించుకొని ఆరోగ్యకరమైన పంట పండించాలన్నారు. ప్రతిరోజు పొలాన్ని పరిశీలించడం, మట్టి నమూనాలు పరీక్షలు చేయించుకుని విత్తన శుద్ధి చేపట్టడం, అధిక ఎరువుల వాడకం తగ్గడం విత్తనాలను సంక్రమించే తెగుళ్ల కాపాడుకోవడం వంటి చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఇఒలు శాంతి, రూప, విఎఎలు, భవిత, జాయ్, రైతులు పేపకాయల సుబ్బారావు, కోప్పిరెడ్డి రాజా పాల్గొన్నారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న ఎఒ

నేరాలు ఘోరాలు

కోడిపందేలపై పోలీసుల దాడి

ప్రజాశక్తి - రామచంద్రపురం

కె.గంగవరం మండలం కుడుపూరులో కోడిపందేల శిబిరంపై పోలీసులు గురువారం దాడి చేశారు. స్థానిక ఎంపిటిసి సభ్యుడు నందికోళ్ల నాగేంద్రతో పాటు మరో నలుగురిని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రెండు కోడి పుంజులు, నాలుగు కోడి కత్తులు, రూ.5200 నగదు స్వాధీనం చేసుకున్నారు. దీనిపై కేసు నమోదు చేసి కె.గంగవరం ఎస్ఐ జానీ బాషా దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తి గల్లంతుపై కేసు నమోదు

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

గోదావరిలో వ్యక్తి గల్లంతైన ఘటనపై పోలీసులు గురువారం కేసు నమోదుచేశారు. వివరాలుఇ వి.. కేదార్లంక గ్రామ పంచాయితీ శివారు వీధివారి లంకకు చెందిన పల్లి చిట్టియ్య (65) తాతపూడి లంకకు బుధవారం వెళ్లి తిరిగి రాలేదు. గోదావరిలో పడి గల్లంతై ఉండవచ్చని కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేశారు. దీంతో కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు గురువారం పోలీసులు కేసు నమోదు చేశారు. గల్లంతైన వ్యక్తి కోసం నదిలో ఎస్‌డిఆర్ఎఫ్ టీంతో కలిసి రెవిన్యూ, పోలీసులు, ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. ఆచూకీ తెలిసిన వారు అంగర ఎస్ఐ సెల్ నంబర్ 94409 00770, మండపేట సిఐ సెల్ నెంబర్ 9440796537 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు.

చైన్‌స్నాచింగ్ నేరస్తుల అరెస్టు

ప్రజాశక్తి - రాజోలు

ఆరు వరుస చైన్‌స్నాచింగ్‌లకు పాల్పడిన అంతర జిల్లా నేరస్తులను పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ. 17.30 లక్షల విలువజేసే 171 గ్రాముల బంగారం, 100 గ్రాముల వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. స్థానిక సిఐ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. భీమవరానికి చెందిన పొలిశెట్టి పాండు రంగారావు, ఏలురు జిల్లా కలిదిండికి చెందిన లంక మురళీకృష్ణలు భీమవరంలో టిఫిన్ సెంటర్ నడుపుతున్నారు. అదే హోటల్లో లంక మురళీకృష్ణ పనిచేస్తూ ఇద్దరు కలిసి పేకాట, క్రికెట్ బెట్టింగ్గులను అలవాటు పడ్డారు. ఆర్థిక ఇబ్బందులతో సులభంగా డబ్బు సంపాదించాలనే లక్ష్యంతో చైన్ స్నాచింగ్, దొంగతనాలు చేయడం మొదలెట్టారు. పాండు రంగారావుపై ఆరు దొంగతనాల కేసులు ఉన్నాయి. అంబేద్కర్ కోనసిమ జిల్లాతో పాటు ఏలూరు జిల్లాలో దొంగతనాలకు పాల్పడుతున్నారు. పోలీసులు వారిపై నిఘా పెట్టి రాజోలు మండపం శివకోడు వై.జంక్షన్ వద్ద వీరు సంచరిస్తున్నట్టు వచ్చిన సమాచారంతో పోలీసులు అరెస్టు చేసినట్లు తెలిపారు.

వేర్వేరు సంఘటనల్లో ముగ్గురు మృతి

ప్రజాశక్తి - సామర్లకోట

మండలానికి చెందిన ముగ్గురు వేర్వేరు కారణాలతో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వారి ఆరోగ్యం క్షీణించి గురువారం మృతి చెందారు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం..మండలంలోని జి.మేడపాడు గ్రామంలో ప్లాస్టిక్ ఫ్యాక్టరీ సమీపంలో నివాసముంటున్న బీహార్‌కు చెందిన వివాహిత రుక్మిణి కుమారి(19)ని పాముకాటుకు గురైంది. దీంతో ఆమెను చికిత్స నిమిత్తం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆమె ఆరోగ్యం క్షీణించి గురువారం మృతి చెందింది. అలాగే సామర్లకోట భాస్కర్‌నగర్ కాలనీకి చెందిన చంద్రగిరి శ్రీను ఈనెల 26న పురుగుల మందు తాగి తీవ్ర స్వస్థతకు గురయ్యాడు. కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆరోగ్యం విషమించి గురువారం మృతి చెందాడు. అలాగే మండలంలోని పెద్ద బ్రహ్మదేవుని గ్రామానికి చెందిన రంగనాథం రమణ(49) అనారోగ్య బాధలు తాళలేక పురుగుల మందు తాగాడు. అతనని కాకినాడ జిజిహెచ్‌లో చికిత్స పొందుతూ ఆరోగ్యం విషమించడంతో గురువారం మృతి చెందాడు. కేసులు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

దాడిలో గాయపడిన తండ్రి మృతి

ప్రజాశక్తి - ఉంగ్రాజవరం

మద్యం సేవించేందుకు డబ్బులు ఇవ్వలేదని కన్నతండ్రిపై కుమారుడు దాడి చేసిన సంఘటనలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి బుధవారం రాత్రి మృతి చెందాడు. గ్రామానికి చెందిన కొల్లి కష్ణ (65) ఉపాధి హామీ పథకంలో కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఆయనకు ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. తండ్రి సంపాదించిన కూలి డబ్బులు మద్యం తాగేందుకు తనకు ఇవ్వడం లేదని కుమారుడు సుధాకర్ తండ్రి తలపై కర్రతో దాడి చేయడంతో కృష్ణ గాయపడ్డాడు. ఆయనను ఏలూరు ప్రభుత్వాసుపత్రితో చేర్పించడగా బుధవారం రాత్రి మరణించాడు. చిన్న కుమారుడు కొల్లి నాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

విద్యుదాఘాతంతో లైన్‌మ్యాన్ మృతి

ప్రజాశక్తి - పెద్దాపురం

విద్యుదాఘాతానికి గురై జూనియర్ లైన్‌మెన్ ఆరుమిల్లి రామకృష్ణ(31) మృతి చెందగా, సిబ్బంది యాళ్ల చిన్నిబాబు తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక పాశీల వారి వీధిలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు లైన్‌మెన్‌తో పాటు, మరో ఇద్దరు సిబ్బంది మరమ్మతులు చేస్తున్నారు. ఒకరు కింద ఉండగా, లైన్‌మెన్ రామకృష్ణ, సిబ్బంది చిన్నిబాబు పైన ఉన్నారు. మరమ్మతు పనులు ప్రారంభానికి ముందు ఎబి స్విచ్ ఆపి పనులు ప్రారంభించారు. ఎబి స్విచ్ మూడింటిలో ఒకటి కనెక్షన్ విడివడకపోవటాన్ని గమనించని లైన్‌మెన్ వైర్ పట్టుకోవడంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. పక్కనే ఉన్న మరో ఉద్యోగి చిన్ని బాబు చేతులు, కాళ్లకు గాయాలయ్యాయి. వెంటనే అతనిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ప్రాథమిక చికిత్స అనంతరం కాకినాడ ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలాన్ని సీఐ విజయ శంకర్ పరిశీలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భార్యను కొట్టిన కేసులో జైలు

ప్రజాశక్తి - తాళ్లరేవు

భార్యను కొట్టిన కేసులో భర్తకు కాకినాడ స్పెషల్ జెఎఫ్‌సిఎం కోర్టు మెజిస్ట్రేట్ ఎ. నాగమల్లేశ్వరి రెండేళ్లజైలు శిక్ష, రూ.1000 జరిమానాను విధించినట్లు ఎస్ఐ పి.సత్యనారాయణ తెలిపారు. కోరంగి పంచాయతీ పెద్ద బొడ్డు వెంకటాయపాలెం గ్రామానికి చెందిన చెక్కా వీరవేణిని ఆమె భర్త చెక్కా నారాయణరావు మద్యం సేవించడానికి డబ్బులు ఇవ్వలేదని 2019లో తలపై కర్రతో కొట్టాడు. ఈ కేసులో ముద్దాయికి గురువారం శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చారని తెలిపారు.

విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

ప్రజాశక్తి - కాజులూరు

ప్రజలతో ప్రతిజ్ఞ చేయిస్తున్న సిపిఎం నేత రాజశేఖర్

విద్యుత్ భారాలు, ట్రూ అప్ ఛార్జీల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై భారాలు వేస్తుందని, వీటికి వ్యతిరేకంగా పార్టీలకు అతీతంగా ఉద్యమం చేయాలని కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు, కార్యదర్శి ఎం. రాజశేఖర్, వల్లు రాజబాబు పిలుపు నిచ్చారు. గురువారం మండలంలోని శీల్లంక పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ ప్రజలతో కలిసి విద్యుత్ బారాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పోతుల మహా లక్ష్మి, బుడితి ప్రభాకరరావు, మోకన సత్యనా రాయణ, పోతుల వెంకటరమణ, చీకిరిమిల్లి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

ప్రజాశక్తి - పెద్దాపురం

వ్యవహారిక భాషా ఉద్యమ నేత గిడుగు వెంకటరామమూర్తి జయంతి సందర్భంగా గురువారం స్థానిక శ్రీ ప్రకాష్ సినర్జీ స్కూల్లో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ప్రముఖ ద్విశత అవధాని, ప్రవచనకర్త డాక్టర్ బులుసు అపర్ణ, ప్రముఖ కవి, యూట్యూబర్ శ్రీరవి మంత్రి పాల్గొని మాట్లాడారు. ఏ యాస అయినా తెలుగు భాషలో మిళితమై మాధుర్యం అందిస్తుందన్నారు. తెలుగు భాషలో ఉన్న పథ సంపద, సొగసు మరి ఏ భాషలో లేవన్నారు. పాఠశాల అకాడమిక్ కో-ఆర్డినేటర్ ఎన్.ప్రశాంతి మాట్లాడుతూ కమ్మనైన అమ్మ భాషను రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. సీనియర్ ప్రిన్సిపల్ ఎంవిఎస్ఎస్.మూర్తి మాట్లాడుతూ తెలుగు భాషలో ఎంతో పద సంపద ఉందన్నారు. పాఠశాల డైరెక్టర్ సిహెచ్.విజయ్‌ప్రకాష్ మాట్లాడుతూ తెలుగు భాషలో ఉన్న పుస్తకాలను విద్యార్థులు వీలున్నప్పుడు చదవాలన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, ఆలాపనలు అందర్నీ అలరించాయి. అనంతరం వివిధ పోటీల్లో విజేతలందరికీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల జాయింట్ సెక్రటరీ సమీరా, మీడియా కోఆర్డినేటర్ ఉషా చైతన్య, ప్రముఖ న్యాయవాది చిన్ని, కవులు, సాహితీవేత్తలు పాల్గొన్నారు.

సాయిప్రదీప్‌ను సత్కరిస్తున్న లైన్స్‌క్లబ్ ప్రతినిధులు

ఏలేశ్వరం యువకునికి అరుదైన గౌరవం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

దేశవ్యాప్తంగా గూగుల్ సంస్థ నిర్వహించనున్న స్టూడెంట్ అంబాసిడర్ ప్రోగ్రానికి ఏలేశ్వరం యువకుడు సాయిప్రదీప్ బిఆర్.అంబేద్కర్ యూనివర్సిటీ నుంచి అంబాసిడర్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ అనసూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సాయి ప్రదీప్‌ను గురువారం సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రదీప్ స్పార్క్ ఫౌండేషన్ ద్వారా యువతకు మారుతున్న టెక్నాలజీపై అవగాహన కల్పించడంతోపాటు గూగుల్ సంస్థకు ఎఐ అంబాసిడర్‌గా ఎంపికకావడం గర్వకారణమన్నారు. ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం అధ్యక్షుడు డాక్టర్ ఎస్.విజయబాబు మాట్లాడుతూ ఈ అవకాశం ద్వారా ఏలేశ్వరంను స్మార్ట్ టెక్నాలజీ అండ్ ఐడియల్ గ్రామంగా మార్చటానికి తోడ్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు జ్యోతుల నాగసత్యశ్రీనివాస్, ఎడివి.ప్రసాద్, ఊర రాజబాబు, కప్పల నాగభూషణం, గొల్లపూడి గణేష్, తాండూరి రాము, స్పార్క్ సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

యానాం వార్తలు

కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న మల్లాడి, అయితాబత్తుల, వనమాడి

పైపులైన్ లీకేజీపై విచారణ చేయాలి : మల్లాడి

ప్రజాశక్తి - యానాం

సముద్రంలో ఐలాండ్ నంబర్-3 మీదుగా వెళ్లిన ఒఎన్‌జిసి పైపులైన్ లీకేజీపై విచారణ చేయించాలని పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రతినిధి మల్లాడి కృష్ణారావు కోరారు. గురువారం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్‌ను ఎంఎల్ఎలు అయితాబత్తుల ఆనందరావు, వనమాడి కొండబాబులతో కలిసి ఒఎన్‌జిసి పైపులైన్ లీకేజీపై చర్చించారు. ఈ ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ నిర్వహించాలని, స్థానిక మత్స్యకారులకు, ప్రజలకు రక్షణ కల్పించడంతో పాటు పరిహారాన్ని అందించాలని కోరారు. అనంతరం వినతి పత్రాన్ని అందించారు.

ఆర్ఎఒగా అంకిత్‌కుమార్ నియామకం

ప్రజాశక్తి - యానాం

యానాం ప్రాంతీయ పరిపాలనాధికారి(ఆర్ఎఒ)గా 2023 ఐఎఎస్ క్యాడర్ అంకిత్‌కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం పుదుచ్చేరి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శరత్ చౌహాన్ ఆదేశాలు జారీ చేశారు. అంకిత్‌కుమార్ మున్సిపల్ కమిషనర్‌గానూ బాధ్యతలు అప్పగించారు.

పి.మల్లవరంలో సినీ సందడి

ప్రజాశక్తి - తాళ్లరేవు

సుభాష్ క్రియేషన్స్ బ్యానర్‌పై సుభాష్ జివిఎస్ దర్శకత్వంలో జివిఎస్ భాస్కరరావు నిర్మిస్తున్న ప్రొడక్షన్ నెంబర్ 1 సినిమా షూటింగ్ గురువారం మండలంలోని పి.మల్లవరంలో ప్రారంభమయ్యింది. స్థానిక ముత్యాలమ్మ ఆలయం వద్ద చిత్ర ప్రారంభ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నిర్మాత జివిఎస్.భాస్కరరావు క్లాప్ కొట్టగా మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ కుడుపూడి శివన్నారాయణ, విజయకృష్ణ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో చిత్ర దర్శకుడు సుభాష్, క్యారెక్టర్ ఆర్టిస్ట్ విళ్ల వీర మాట్లాడారు. ఈ చిత్రానికి కథానాయకుడుగా సూర్య శ్రీనివాస్, కథానాయికగా టివి ఆర్టిస్ట్ ప్రభాకర్ కుమార్తె దివిజ నటిస్తున్నారన్నారు. చిత్ర షూటింగ్ 45 రోజులు పాటు పి మల్లవరం పరిసర ప్రాంతాలలో నిరవధికంగా సాగుతుం దని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పంపన రామకృష్ణ, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ వుంగరాల వెంకటేశ్వరరావు, ధూళిపూడి వెంకట రమణ, విళ్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

డిఎస్‌సి అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన

ప్రజాశక్తి - గొల్లప్రోలు

మండలంలోని చేబ్రోలు గ్రామంలో ఉన్న ఆదర్శ్ ఇంజినీరింగ్ కళాశాలలో డిఎస్‌సి అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన కార్యక్రమం గురువారం ప్రారంభం అయింది. కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాలకు చెందిన అభ్యర్థుల సర్టిఫికెట్లను విద్యాశాఖ అధికారులు 25 బృందాలుగా ఏర్పడి పరిశీలించారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా విద్యాశాఖాధికారి రమేష్ మాట్లాడుతూ ఇది కేవలం అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన మాత్రమేనని, త్వరలోనే సెలక్షన్ లిస్ట్ విడుదల చేస్తారని తెలిపారు. ఈ సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియను స్కూల్ ఎడ్యుకేషన్ అడిషనల్ డైరెక్టర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, జిల్లా అబ్జర్వర్ మువ్వా రామలింగం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గురువారం దాదాపు సగం మంది అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి అయిందని, శుక్రవారం మిగిలిన అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన పూర్తి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌జెడి జి.నాగమణి, పలువురు మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డిఎస్‌సి ర్యాంకర్‌కు సత్కారం

ప్రజాశక్తి - జగ్గంపేట

డిఎస్‌సిలో 9, 26 ర్యాంకులు సాధించిన అభ్యర్థులను రామవరం గ్రామానికి చెందిన కూటమి నాయకులు ఘనంగా సత్కరించారు. రామవరం గ్రామానికి చెందిన కొండపల్లి సుజిని డిఎస్‌సిలో ఎస్ఎ తెలుగులో స్టేట్ 9వ ర్యాంక్, టిజిటి తెలుగులో స్టేట్ 20వ ర్యాంకు సాధిం చింది. ఈ సందర్భంగా తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్య క్షులు అడబాల వెంకటేశ్వరరావు ఆమెను గురువారం సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు దొడ్డ శ్రీను, జనసేన నాయకులు మొగలి గంగాధర్, టిడిపి నాయకులు మండపాక పాపారావు, తదితరులు పాల్గొన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న కమిటీ ప్రతినిధులు

సెప్టెంబర్ 4న చినబొడ్డు మహాలక్ష్మి జాతర

ప్రజాశక్తి - తాళ్లరేవు

కోరంగి పంచాయతీ చినబొడ్డు వెంకటాయపాలెం గ్రామంలో మహాలక్ష్మి అమ్మవారి జాతరను సెప్టెంబర్ 4న నిర్వహించనున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. గురువారం అమ్మవారి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పెద్దలు కొపనాతి నాగరాజు, రేకాడి వెంకటేశ్వరరావు మాట్లాడారు. వచ్చే గురువారం వరకు గ్రామంలో ఇంటింటికి గరగల ఊరేగింపు జరుగుతుందన్నారు. మహాలక్ష్మి తీర్థ మహోత్సవం కార్యక్రమాలు గురువారం ప్రారంభించారు.

30న మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి - పెద్దాపురం

ఈ నెల 30వ తేదీ ఉదయం 11 గంటలకు పెద్దాపురం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ప్రారంభమవుతుందని కమిషనర్ కె.శ్రీకాంత్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో అజెండాలోని 54 అంశాలపై చర్చ జరుగుతుందన్నారు. అనంతరం జరిగే అత్యవసర సమావేశంలో అజెండాలోని 10 అంశాలపై చర్చ జరుగుతుందన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సకాలంలో సమావేశానికి హాజరుకావాలని ఆయన కోరారు.

గణేష్ నిమజ్జనంపై సిబ్బందికి అవగాహన

ప్రజాశక్తి - జగ్గంపేట

గణేష్ నిమజ్జనాల్లో బందోబస్తు నిర్వహించే సిబ్బందికి సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం సర్కిల్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఉన్నతాధికారుల సూచనలు, నిబంధనలపై అవగాహన కల్పించారు. నిబంధనలను ఖచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

కన్నబాబును పరామర్శించిన గిరిబాబు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

నివాళులర్పిస్తున్న ముద్రగడ గిరిబాబు

పితృవియోగంతో బాధ పడుతున్న మాజీ మంత్రి కురసాల కన్నబాబును ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు గురువారం పరామర్శించారు. తొలుత సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో బదిరెడ్డి గోవింద్, శిడగం వెంకటేశ్వరరావు, రామిశెట్టి నాని, సామంతుల సూర్యకుమార్, పాల్గొన్నారు.

IN THE COURT OF THE 12TH ADDL.DISTRICT JUDGE-CUM-MACT, PRATHIPADU
M.V.O.P.No.36/2024
Between:-
తాకాసి శివ ...పిటిషనర్
మరియు
దన్నిన శేఖర్ వగైరా ...రెస్పాండెంట్లు
1st Respondent: దన్నిన శేఖర్ S/o వెంకటేశ్వ రావు, వయస్సు 43సం॥లు,JCB డ్రైవర్, మట్టపల్లి వారి వీధి, సామర్లకోట.
పై నెంబరు వ్యాజ్యము నందు 1st Respondent కు కోర్టు ద్వారా ఎన్నిమార్లు సమన్లు పంపినను కోర్టు సమన్లు అమలు కాకుండా తప్పించుకొనుచున్నారు. కావున ది.09-09-2025 తేదీ ఉదయం 10.30ని॥లకు కోర్టు యెదుట వ్యక్తిగతంగా కాని ప్లీడరు గారి ద్వారా గాని హాజరు కావలెను. అట్లు హాజరు కాని యెడల మీ పరోక్షములో కేసు నిర్ణయింపబడును శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము తెలియపర్చుడమైనది.
జి.డి.ప్రసన్న కుమార్
అడ్వకేట్, పిఠాపురం
సెల్.9395389211

IN THE COURT OF THE II ADDITIONAL SENIOR CIVIL JUDGE, KAKINADA
I.A. No.164 / 2025 in H.M.O.P. No.492 / 2024
Between:
Akula Bhavani ...Petitioner
and
Akula Srinivas ...Respondent
To: Respondent:
Akula Srinivas, S/o. Venkateswara Rao, Private Employment, D.No.3-30, Nallavari Street, Thimmapuram, Kakinada Rural.
పై నెంబరు కేసులో పిటీషనర్ రెస్పాండెంట్ అయిన మీపై వివాహము రద్దు చేయమని కోరుతూ పిటిషన్ దాఖలు చేసియున్నారు. పిటిషనర్ I.A.No.164/2025ను మీ తండ్రిగారి పేరును amend చేయమనుచు దాఖలు చేసినారు. సదరు పిటిషన్‌లో రెస్పాండెంట్ అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.22-09-2025 సం॥రం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేనియెడల పై పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
డి.సుబ్రహ్మణ్యం
వి.వి.వి.ఎస్.ఎల్. కిరణ్
ఎం.ధనుంజయరావు
అడ్వకేట్స్, సుభద్ర ఆర్కేడ్, కాకినాడ
సెల్: 9849715132

జనరల్ నోటీసు
మహారాజశ్రీ అమలాపురం సివిల్ జడ్జ్ (సీనియర్ డివిజన్) వారి కోర్ట్ నందు
I.P.No.15/2025
Between:-
కుసునూరి సూర్యా రావు, తండ్రి.సత్యనారాయణ, ముమ్మిడివరం, ముమ్మిడివరం మండలం.
...పిటిషనర్
మరియు
R-1 యర్రంశెట్టి వెంకటేశ్వర రావు, తండ్రి లేట్ లక్ష్మణ స్వామి, R/o.D.No.4-123/4, కాశివాని తూము, ముమ్మిడివరం, ముమ్మిడివరం మండలం.
R-2 ఏడిద వీర వెంకట సత్యనారాయణ, తండ్రి (లేటు) రామమూర్తి, R/o.D.No.99, క్రాప చింతల పూడి, ముమ్మిడివరం మండలం ...రెస్పాన్డెంట్లు
ఈ ప్రకటన ద్వారా యావన్మందికి తెలియచేయునది యేమనగా పై కోర్టులో పిటిషనర్ తనను INSOLVENT గా ప్రకటించమని కోర్ట్ లో రెస్పాన్డెంట్లు పై నెంబర్ పిటిషన్ దాకలు చేసి యున్నాడు సదరు పిటిషన్ పై విచారణ నిమిత్తం ది.01-09-2025 తేదికి వాయిదా వేసి యున్నారు కావున ఎవరికైననూ ఆక్షేపణలు వున్న యెడల సదరు తేది ది.01-09-2025 న పై కోర్ట్ వారి ఎదుట ఉదయం10.30 నిమిషములకు స్వయంగా కాని లాయరు గారి ద్వారా కాని హాజరై తమ ఆక్షేపణలు తెలియ చేసుకోవలెను. లేని యెడల కోర్ట్ వారు విచారణ జరిపి తగు ఉత్తర్వులు ఇచ్చెదరని యిందు మూలముగా తెలియ చేయడమైనది.
(శ్రీ కోర్ట్ వారి అనుమతిన)
అమలాపురం 27-08-2025.
శ్రీ కుచ్చెర్లపాటి రామకృష్ణంరాజు
అడ్వకేట్,ముమ్మిడివరం

ఫిర్యాదుదారులతో గౌరవభావంతో మెలగాలి

ప్రజాశక్తి - పిఠాపురం

పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల సిబ్బంది గౌరవభావంతో మెలగాలని ఎఎస్‌పి మానిష్ దేవరాజ్ పాటిల్ అన్నారు. గురువారం వార్షిక తనిఖీల్లో భాగంగా పిఠాపురం రూరల్ పోలీస్‌స్టేషన్‌ను ఆయన సందర్శించారు. రికార్డులు, పెండింగ్‌లో ఉన్న కేసు ఫైల్స్‌ను పరిశీలించారు. రికార్డ్స్ నిర్వహణ,స్టేషన్ పరిసరాల నిర్వహణ పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. పిజిఆర్ఎస్‌లో వచ్చే అర్జీలను జవాబుదారితనంతో పరిష్కరించాలన్నారు. ఈ తనిఖీల్లో సిఐ జి.శ్రీనివాస్, ఎస్ఐ జాన్‌బాషా, సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగాలు సాధించిన యువకులకు సత్కారం

ప్రజాశక్తి - తాళ్లరేవు

2018 నుంచి 2025 వరకు పోలీసు ఉద్యోగాలు సాధించిన పలువురు యువకులను గురువారం సత్కరించారు. మండలంలోని కోరంగి పంచాయతీ బొడ్డు చినవెంకటాయపాలెంకి చెందిన కొపనాతి ఉదయభాస్కర్, కొపనాతి జానకిరాముడు, కొపనాతి సాయిదేవ, కర్రి సూర్యనారాయణ పోలీసు ఉద్యోగాలను సాధించారు. ఈ నేపథ్యంలో స్థానిక గణేష్ ఉత్సవ కమిటీ మండపంలో వారిని శాలువాలు, పూలమాలలు వేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ నాయకులు కొపనాతి వెంకటేశ్వరరావు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

డ్రోన్ కెమెరాలతో నిఘా

ప్రజాశక్తి - పెద్దాపురం

పట్టణ పరిధిలో గణపతి నవరాత్రులు పురస్కరించుకుని అన్ని ప్రాంతాలలో డ్రోన్ కెమెరాలతో నిరంతరం నిఘా ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ వి.మౌనిక తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా నిఘాను ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు.

అక్షర ఆంధ్ర కార్యక్రమంపై శిక్షణ

ప్రజాశక్తి - కాజులూరు

అక్షరాంధ్ర కార్యక్రమంపై వాలంటీర్లకు శిక్షణ ఇస్తున్నట్లు ఇన్ ఛార్జ్ ఎంపిడిఒ ఎం.అనుపమ గురు వారం ఒక ప్రకటనలో తెలిపారు వెలుగు,ఉపాధి హామీ చట్టంకు చెందిన వాలంటీర్లను గుర్తించామని, వీరికి ఈ నెల 29, 30 తేదీల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ ఇస్తామన్నారు.

అక్షరాంధ్రలో 1500 మంది ఎంపిక

ప్రజాశక్తి - సామర్లకోట

ఉల్లాస్ అక్షరాంధ్రకు మున్సిపల్ పరిధిలో మొదటి విడతలో 1500 మందిని ఎంపిక చేసినట్లు కమిషనర్ అనిశెట్టి శ్రీవిద్య చెప్పారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అక్షరాంధ్ర కార్యక్రమంలో శిక్షణ ఇచ్చేందుకు 150 మంది వాలంటీర్లను స్వచ్ఛందంగా ఎంపిక చేసి మ్యాచింగ్ కార్యక్రమం నిర్వహించారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

ప్రజాశక్తి - కాజులూరు

మండలంలోని దుగ్గుదురు ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు రిలయన్స్ సంస్థ అందించిన నోట్‌బుక్‌ను పంపిణీ చేశారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి ఛైర్మన్ పైడికొండల కిషోర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం అప్పారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రయోగాలపై అవగాహన

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక ఎసిటి సైన్స్ సెంటర్‌లో గురువారం తామరాడ జడ్‌పి హైస్కూల్ 10వ తరగతి విద్యార్థులకు సైన్స్ ప్రయోగాలపై అవగాహన కల్పించారు. సైన్స్ సెంటర్ ఇన్‌ఛార్జ్ బుద్ధా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రయోగాలు చేయించారు. దేవత రాజేష్‌కుమార్ విద్యార్థులకు అల్పాహారం అందించారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు పరమేశ్వరరావు పాల్గొన్నారు.

రూ.3 లక్షల విరాళం

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

మండలంలోని పలు మత్స్యకార గ్రామాల్లో గణపతి విగ్రహాల ఏర్పాటుకు దాత ఉమ్మిడి చిన్న రూ.3 లక్షల విరాళాన్ని గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ రామచంద్రపురం సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
I.A.343/2025 in O.S.13/2017
Between :
గుడాల చంద్రరావు (లేటు) మరియు ఇతరులు
...పిటీషనర్స్ / వాదులు
మరియు
కేతా నాగరత్నం (లేటు) మరియు ఇతరులు
...రెస్పాండెంట్స్ / ప్రతివాదులు
R.37: షేక్ సత్తర్ బీబీ, W/o. షేక్ నజీర్, వయస్సు 50 సం॥లు, ముస్లిం, గృహిణి, R/o. డోర్.నెం.6-48, జమిందార్ కాలనీ, రాయవరం గ్రామము మరియు మండలం, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అనపర్తి J.C.J.C.
పై నెంబర్ పిటీషన్ నందు R.37 రెస్పాండెంట్/ప్రతివాది హాజరు నిమిత్తం ది. 03-09-2025 వాయిదా అయ్యి ఉన్నది. కావున మీరు ఆ రోజు ఉదయం గం. 10-30 ని॥లకు శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా కానీ, ప్లీడరు గారి ద్వారా గానీ హాజరు కాబడి మీ సంజాయిషీని తెలియజేసుకోవలెను. లేనిచో సదరు పిటీషన్‌ను మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియచేయడమైనది.
// శ్రీ కోర్టువారి ఉత్తర్వులను అనుసరించి //
కముజు సూర్యనారాయణ
వాది తరపు అడ్వకేట్
రామచంద్రపురం. సెల్: 98493 79828
డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా.
తేది: 27-08-2025

మహారాజశ్రీ రామచంద్రపురం సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
I.A.345/2025 in O.S.13/2017
Between :
గుడాల చంద్రరావు (లేటు) మరియు ఇతరులు
...పిటీషనర్స్ / వాదులు
మరియు
కేతా నాగరత్నం (లేటు) మరియు ఇతరులు
...రెస్పాండెంట్స్ / ప్రతివాదులు
R.37: షేక్ సత్తర్ బీబీ, W/o. షేక్ నజీర్, వయస్సు 50 సం॥లు, ముస్లిం, గృహిణి, R/o. డోర్.నెం.6-48, జమిందార్ కాలనీ, రాయవరం గ్రామము మరియు మండలం, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అనపర్తి J.C.J.C.
పై నెంబర్ పిటీషన్ నందు R.37 రెస్పాండెంట్/ప్రతివాది హాజరు నిమిత్తం ది. 03-09-2025 వాయిదా అయ్యి ఉన్నది. కావున మీరు ఆ రోజు ఉదయం గం. 10-30 ని॥లకు శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా కానీ, ప్లీడరు గారి ద్వారా గానీ హాజరు కాబడి మీ సంజాయిషీని తెలియజేసుకోవలెను. లేనిచో సదరు పిటీషన్‌ను మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియచేయడమైనది.
// శ్రీ కోర్టువారి ఉత్తర్వులను అనుసరించి //
కముజు సూర్యనారాయణ
వాది తరపు అడ్వకేట్
రామచంద్రపురం. సెల్: 98493 79828
డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా.
తేది: 27-08-2025

మహారాజశ్రీ రామచంద్రపురం సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
I.A.344/2025 in O.S.13/2017
Between :
గుడాల చంద్రరావు (లేటు) మరియు ఇతరులు
...పిటీషనర్స్ / వాదులు
మరియు
కేతా నాగరత్నం (లేటు) మరియు ఇతరులు
...రెస్పాండెంట్స్ / ప్రతివాదులు
R.37: షేక్ సత్తర్ బీబీ, W/o. షేక్ నజీర్, వయస్సు 50 సం॥లు, ముస్లిం, గృహిణి, R/o. డోర్.నెం.6-48, జమిందార్ కాలనీ, రాయవరం గ్రామము మరియు మండలం, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అనపర్తి J.C.J.C.
పై నెంబర్ పిటీషన్ నందు R.37 రెస్పాండెంట్/ప్రతివాది హాజరు నిమిత్తం ది. 03-09-2025 వాయిదా అయ్యి ఉన్నది. కావున మీరు ఆ రోజు ఉదయం గం. 10-30 ని॥లకు శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా కానీ, ప్లీడరు గారి ద్వారా గానీ హాజరు కాబడి మీ సంజాయిషీని తెలియజేసుకోవలెను. లేనిచో సదరు పిటీషన్‌ను మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియచేయడమైనది.
// శ్రీ కోర్టువారి ఉత్తర్వులను అనుసరించి //
కముజు సూర్యనారాయణ
వాది తరపు అడ్వకేట్
రామచంద్రపురం. సెల్: 98493 79828
డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా.
తేది: 27-08-2025

మహారాజశ్రీ IXవ అదనపు జిల్లా జడ్జి కొవ్వూరు వారి కోర్టులో
I.A.No.1017/2024 in O.S.No.6/2024
Between:-
1. బత్తుల కృష్ణమూర్తి S/o కొండయ్య, హిందువు, వయస్సు 62సం॥ జంగారెడ్డిగూడెం (గ్రామం మరియు మండలం), ఏలూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్.
2. ఒరుసు హేమలత W/o శ్రీనివాసరావు, హిందువు, వయస్సు 43సం॥ మైలవరం (గ్రామం మరియు మండలం), కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్.
..పిటీషనర్లు/ప్రపోస్డ్‌పార్టీలు
తొమ్మిదేళ్ళ నాగేశ్వరరావు S/o వీరభద్రయ్య, హిందువు, న్యాయవాది, వయస్సు 56సం॥ కొవ్వూరు (గ్రామం మరియు మండలం), తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్ర ప్రదేశ్
...1వరెస్పాండెంటు/వాది
Vs
శ్రీమతి సలాది లక్ష్మి W/o.సూర్యనారాయణ, హిందువు, గృహిణి, వయస్సు 45సం॥, సీతారామపురం(గ్రామం),జగ్గయ్యపేట (మండలం), N.T.R జిల్లా, ఆంధ్ర ప్రదేశ్
2వ రెస్పాండెంటు / ప్రతివాది
పై నంబరు పిటీషనులో పిటీషనర్లు/ప్రపోస్ట్ పార్టీలు, 1వ రేస్పాండెంటు/వాది మరియు, 2వ రేస్పాండెంటు/ప్రతివాది పై పిటీషనర్లను ప్రపోస్ట్ పార్టీలుగా జాయిన్ చేయమని పిటిషను దాఖలు చేసివున్నారు. సదరు పిటిషనులో 2వ రేస్పాండెంటు/ప్రతివాదికి శ్రీ కోర్టువారి ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను తీసుకోనకుండా కాలయాపన చేయుచునందున పిటిషనర్లు/ప్రపోస్ట్ పార్టీలు శ్రీ కోర్టు వారి ఎదుట 2వ రేస్పాండెంటు/ప్రతివాది పై అమలు జరగవలిసిన నోటిసులు పేపరు ప్రకటన ద్వార తెలియపరచమని కోరుతూ పిటిషను దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు 18-08-2025వ సంవత్సరం తేదీన ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారు. సదరు కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం 2వ రేస్పాండెంటు/ప్రతివాదిపై ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియచేయునది ఏమనగా సదరు 2వ రేస్పాండెంటు/ప్రతివాది ది.18-09-2025వ సంవత్సరం తేదీన ఉదయం10.30 గంటలకు పై కోర్టు వారి ఎదుట హాజరై అభ్యంతరములు ఏమైనా వున్నా ఎడల తెలియచేయవలేననీ, లేని ఎడల 2వ రేస్పాండెంటు/ప్రతివాదిపై పరోక్షముగా తదుపరి చర్యలు శ్రీ కోర్టు వారు జరిపించవలిసి ఉండునని ఇందుమూలముగా ఈ పేపరు ప్రకటన ద్వార తెలియచేయటమైనది.
నిమ్మగడ్డ పుల్లారావు
న్యాయవాది,కొవ్వూరు
సెల్.9704399551

IN THE COURT OF THE VI ADDL. DISTRICT JUDGE, KAKINADA
Guardian O.P. No. 31 / 2025
(In the matter of custody of the monor and property belong to Marni Mokshita, D/o. Marni Veera Venkata Satyanarayana Murthy, aged 7 years., R/o. D.No. 5-120, Main Road, Dosakayalapalli, Korukonda Mandal, East Godavari District)
Between:
Marni Padma Sujatha, W/o. (Late) Marni Veera Venkata Satyanarayana Murthy, R/o. D.No.5-120, Main Road, Dosakayalapalli, Korukonda Mandal, E.G. Dist. ...Petitioner
and
Nil ...Resondent
పై నెంబరు పిటిషన్‌లో పిటిషనర్ గారి కుమార్తె అయిన Marni Mokshita మైనరు అయినందున పిటిషనర్ Marni Padma Sujatha గార్డియన్ అయి ఉండి, సదరు మైనరు యొక్క చదువు మరియు ఇతర ఖర్చుల నిమిత్తం ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థిని అమ్ముట కొరకు పై కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. కావున ఈ క్రింది తెల్పిన ఆస్థి విక్రయం గురించి ఎవరికైనా, ఏ విధమైన ఆక్షేపణలు లేదా అభ్యంతరములు ఉన్న యెడల ది.16-09-2025 తేదీకి పైన తెల్పిన కోర్టులో ఉ॥ 10.30 ని॥లకు హాజరయి ఆక్షేపణలు తెలియజేయవలెను.
SCHEDULE: Erstwhile East Godavari District, present Kakinada District, Biccavolu Sub-Registry, Pedapudi Mandal, Chinthapalli Gram Panchayat, Chintapalli Village zeroyathi wet land situated full extent of 0.12 ents in S.No.47/9, full extent of Ac.0.10 cents in S.No.47/11 and full extent of Ac.0.73 cents situated in S.No.50/5 total extent of Ac.0.95 cents is in single block with all easementary rights, common ways and water sources etc.
(The lands situated in the respective survey numbers are in full extent and the specific boundaries are not necessary)
MANDA RAJA REDDY, T.VENKATA REDDY Advocates
Sri Nilayam, Mandavari Street, Gollalamamidada, Cell: 9441149822